# ఎన్.టి.ఆర్. పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం, విజయవాడ

**పత్రికాప్రకటన.** **తేది. 01.09.2024**

**నగరంలో భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే సహాయక చర్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తున్న విజయవాడ నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్ . వి రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారు**

ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలో నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్. మరియు ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు, ఫైర్ మరియు పోలీసు లా అండ్ ఆర్డర్ అధికారులు మరియు సిబ్బంది సహకారంతో లోతట్టు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు అందించే విధంగా మరియు నీట మునిగిన ప్రాంతాల నుండి ప్రజలను రక్షించి పునరావాసాలకు తరలించే సహాయక చర్యలను చేపట్టడం జరుగుతుంది.

ఈ క్రమంలో సింగ్ నగర్ పరిసర ప్రాంతాలైన సింగ్ నగర్, డబాకోట్లు సెంటర్ లలోని నీట మునిగిన ప్రాంతాల్లోకి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో అధికారులకు సూచనలిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో క్షతగాత్రులను తరలించే అంబులెన్స్ కు అడ్డంగా ఉన్న వాహనాలను స్వయంగా తొలగించడం జరిగింది.

ఈ సందర్భంగా లోతట్టు ప్రాంత ప్రజలు మరియు కొండ ప్రాంతాల్లో నివసించేవారు, శిధిలావస్థకు చేరుకున్న వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పురాతన ఇళ్లలో నివసించే వారి సైతం ముందస్తుగా చర్యలు తీసుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీస్ కమిషనర్ గారు తెలియజేసారు.